RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి151 పేజీలు 04 ఆదివారం16నవంబర్2025

## కృత్రిమ మేధతో పెరగనున్న ఉద్యోగాలు

**మన సాక్షి గొంతుక డెస్క్** ప్రతిసారీ ఏదైనా కొత్త పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు, అది ఎక్కువ ఉద్యోగాలను సృష్టిస్తుందని తాను బలంగా నమ్ముతున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.కృత్రిమ మేధ మానవాళికి ముప్పు కాదని, బదులుగా అది మానవత్వాన్ని తీర్చిదిద్దుతుంది అని నారా లోకేశ్ గారు గట్టిగా నొక్కి చెప్పారు. దీని అర్థం ఏంటంటే, ఏఐ అనేది మనుషుల పనులను మెరుగుపరుస్తుంది, వారికి సహాయపడుతుంది తప్ప, వారి జీవితాలను ప్రమాదంలోకి నెట్టదు. ఈ కొత్త టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ఏపీ ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు.



## చట్టబద్ధమైన యాప్.. అందుకే ప్రమోట్ చేశా

**మన సాక్షి గొంతుక డెస్క్** విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడుతూ ఒప్పందం చేసుకునే సమయంలో తన నాయ్యబృందం అన్ని పరిశీలించాకే ఒప్పం దం చేసుకున్నట్లు తెలిపారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్న తర్వాతే ప్రమోట్ చేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ఏ సంస్థతోనూ తాను ఒ ప్పందం చేసుకోలేదని రానా స్పష్టంచేశారు







## ఫ్యాన్సీ నంబర్ల ఫీజులు భారీగా పెంపు

**మన సాక్షి గొంతుక డెస్క్** ఇకపై ఫ్యాన్సీ నంబర్లకు కేవలం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి.అలాగే, ఒకే నంబర్‌కు ఇద్దరు లేదా అంతకంటే ఎకువ దరఖాస్తు చేసుకుంటే వేలం ద్వారానే నంబర్‌ను కేటాయించనున్నట్లు జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. దీంతో 9999 ఫ్యాన్సీ నంబర్ గతంలో రూ.50 వేలు ఉండగా.. ఇప్పుడు రూ.లక్షన్నరకు పెరిగింది. కొత్త ఆన్‌లైన్ విధానంతో వాహనదారులు రవాణా శాఖ పోర్టల్ లో ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల మధ్య మాత్రమే దరఖాస్తు చేయాలి.

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

**మన సాక్షి గొంతుక డెస్క్** బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, బీహార్ కుల ఆధారిత రాజకీయాలను తిరస్కరించిందని అన్నారు.బీహార్ ప్రజలు కుల రాజకీయాలను తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం ఎన్డీఏకు మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్, ఇతర పార్టీలు బీహార్ ప్రజలకు సాకులు చెప్పడానికి ప్రయత్నించాయి. కానీ వారు వినలేదు. దేశం ఈ ముస్లిం లీగ్–మావోయిస్ట్ కాంగ్రెస్‌ను తిరస్కరించిందని ప్రధాని అన్నారు. జాతీయవాద ఆలోచనలతో పెరిగిన కాంగ్రెస్ పార్టీలో పెద్ద భాగం ఉంది. పెద్దల చర్యలతో దేశం విచారంగా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎవరూ రక్షించలేని పరిస్థితి ఏర్పడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.





## తగ్గిన బంగారం ధర..

**మన సాక్షి గొంతుక డెస్క్** బంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది.దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం శనివారం ఒకేరోజు రూ.5000 తగ్గి రూ.1,21,895కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర శుక్రవారం ఒకేరోజు 127 డాలర్లు పడిపోవడం కూడా గోల్డ్ ధర తగ్గడానికి ప్రధాన కారణమని బులియన్ వర్తకులు పేర్కొన్నారు.

## ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి

**మన సాక్షి గొంతుక డెస్క్** మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు. మరి ముఖ్యంగా శ్రీకాకుళం వంటి మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ భరించలేక ఎన్నో విప్లవ ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే కొప్పుల రాజు వంటి ఐఏఎస్‌లు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందజేశారని వివరించారు. కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి. మహిళల ఐకమత్యం ముందు ఎవ్వరూ నిలవలేరు” అని సీతక్క చెప్పారు. గ్రామాల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా సంఘాలు మరింత క్రియాశీలకంగా ఉండాలని ఆమె సూచించారు.



# ఆర్.ఎఫ్.సి.ల్ , శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.



మన సాక్షి గొంతుక గోదావరిఖని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ పెద్ద జీయర్ స్వామి ప్రతిష్ట గావించిన మన భునీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఆర్.ఎఫ్.సి.ల్దేవాలయంలోశనివారం రోజున కార్తీక బహుళ ఏకాదశిపురస్కరించుకొని స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం పంచసూక్త హవనం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో భాగముగా ప్రధాన ఆలయ అర్చకులు శ్రీ కాండూరి పవనాచార్యులు గారి మంత్రోచ్ఛనులతోవిశ్వక్సేన ఆరాధన, కలశ స్థాపన, పంచసూక్త హవనము, పూర్ణాహుతి.అష్టోత్తర కళాశాభిషేకం, 108 లీటర్ ఆవు పాలతో క్షీరాభిషేకము, అలంకరణ, విష్ణుసహస్రనామ పారాయణము, హారతి-ఆశీర్వచనం మరియుతీర్థ ప్రసాద వితరణ జరుపబడింది. అనంతరం ఆలయ కమిటీ సౌజన్యంతో అల్పాహార విందు ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల నరసింహారావు, రాజారాం, భక్తులు అయ్యప్ప స్వాములు జంపయ్య స్వామి రాజేశం స్వామి ప్రణీత స్వామిప్రభంజన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



మన సాక్షి గొంతుక గోదావరిఖనిరామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు 22వ డివిజన్ లోని చైతన్యపురి కాలనీ మండల ప్రజా పరిషత్ స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలను మరియు ముళ్లపొదలను మట్టి కుప్పలను తొలగించి చదును చేయడం జరిగింది అంతేకాకుండా బడి చుట్టుపక్కల ఉన్న గృహాల యజమానులకు చెత్తను గ్రౌండ్లో వేయరాదని చెత్తను చెత్త బండి లోనే వేయాలని పాఠశాల పరిశుభ్రతను మరియు కాలనీ పరిశుభ్రతను కాపాడుకోవడంలో ప్రజలు సహకరించాలని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సాయి మరియు పారిశుధ్య పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది


# రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లు పంపిణీ

## మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామం లో మెగా వాటర్ షెడ్ వారి ఆధ్వ ర్యంలోసబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన కల్టివేటర్, పడాలు, స్పెయర్, కట్టర్స్ వివిధ వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేసిన మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రైతుల కోసం సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి పనికి వచ్చే ఏపని ముట్టైన మెగా వాటర్ షెడ్ శాఖ ద్వారా మంజూరు చేస్తుందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, రుణమాఫీ ,రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర సన్న వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతుని రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా మెగా వాటర్ షెడ్ శాఖ అధికారి మహేష్ మాట్లాడుతూ రైతులు ఏ పరికరం కావాలన్నా 25 శాతం బ్యాంకులో డిడి కట్టాలని, ప్రభుత్వం75శాతం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ప్రతి కుటుంబానికి 45 వేల రూపాయల వరకు సబ్సిడీ లిమిట్ ఉంటుందని అన్నారు. రైతులకు ఎలాంటి పని ముట్లు కావాలన్నా రైతువేదికలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడుకావలి బుగ్గ రాములు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష, వాటర్ షెడ్ కమిటీ సభ్య లు గుడ్డి మల్ల చంద్రయ్య ముదిరాజ్, ఎండి సలాం, ఇందిరమ్మ కమిటీ స భ్యుడు చెరుకు నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి రాజు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, కావలి రమేష్ ముదిరాజ్, మెగావత్ లక్ష్మ ణ్ నాయక్, వస్పరి కుమార్, ఎండి అష్రఫ్, ఎండి జాఫర్, ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, ఆకారపు కృష్ణ, ప్రజాగళం దామెర భూపాల్, అశోక్ గుప్తా, రైతులు చిందం బుచ్చయ్య, నూకం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన గంగసాని వెంకటయ్య-నాగేంద్రమ్మ దంపతుల కనిష్ట కుమారుడు అరవింద్-తేజశ్రీ ల వివాహ మహోత్సవం శనివారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని వేద ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్ గౌడ్, గంగసాని రవీశ్వర్ బాబు, రంగరాజు రాజేంద్ర కుమార్,నల్లా వెంకన్న గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీకమాస శనివారం ఏడుకొండలవాడిని దర్శించుకోవటం అదృష్టమన్నారు. స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో

మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

సత్తినేని వెంకట్ రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్

కందుకూరు మండలం,

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ రెడ్డి

మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు,కందుకూరు మండలం,మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్,మరియు మహేశ్వరం నియోజకవర్గం లో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,

అమీర్పేట్ గ్రామ

కాంగ్రెస్ పార్టీ నాయకులు ,

అమీర్పెట్ గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,

ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ విస్తృత పర్యటన

## జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయంపై ఆనందోత్సవాలు

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

తొలుత ఉదయమే కార్యాలయానికి చేరుకున్న కిచ్చెన్న... ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులనుఎండి అభినందించారు.

- అనంతరం మహేశ్వరం మండలం ఎండి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు.
- అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవాధీదేవుడికి పూజలు చేశారు.ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు.
- సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.
- గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
- తర్వాత అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని... కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుధీర్ఘంగా చర్చించారు.

కేఎల్ఆర్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. బండెనక బండి బయలుదేరటంతో కాన్వాయ్ అదిరిపోయింది.



## పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి

# వార్ల బ్రహ్మోత్సవాలు

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమెత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఎల్వర్తి వాసి కావలి రాఘవేందర్ కు

# డాక్టరేట్ పట్టా



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామానికి చెందిన కావలి రాఘవేందర్ తెలుగు సాహిత్యంలో చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ (పీహెచ్ డీ) పట్టాను ప్రకటించింది. శనివారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం ఈ మేరకు అధికారికంగా ప్రకటించింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సూర్యాధనంజయ్ పర్యవేక్షణలో కావలి రాఘవేందర్ “సాహిత్య చరిత్రలు - తెలంగాణ సాహిత్యం” అనే అంశంపై పరిశోధన చేశారు.డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా కావలి రాఘవేందర్ కి అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సాహితీవేత్తలు, బంధువులు, గ్రామస్థులు ప్రశంసలు, అభినందనలు తెలిపారు.

# మోదీ గారి చిత్రపటం తొలగింపు




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, అలాగే ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడయస్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది.బీజేపీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడయ పూర్తిస్థాయి రాజకీయ వివాదానికి కారణమైంది.కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా మోదీ చిత్రపటం మళ్లీ ఏర్పాటుకమిషనర్ వివక్షాత్మక వైఖరికి తీవ్ర నిరసనగా, స్థానిక ప్రజలు మరియు బీజేపీ నాయకులు కలిసి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు.దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని అన్నారు.మోదీ ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడయపరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది.బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి ,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంయుక్తంగా పేర్కొన్నారు: “ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు.భవిష్యత్తులో ఇలాంటివివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పక్షికంగా పనిచేయాలని బీజేపీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముల్లిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి,ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్,అగ్రిసెట్టి సైదులు ఏ. యాది రెడ్డి,రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్, మధుతేజ,అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్,సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తార స్కిన్ హెయిర్ క్లినిక్ ను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా స్థాపించిన తార స్కిన్ హెయిర్ క్లినిక్ ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించిన టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. తదనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ క్లినిక్‌లో ఆధునిక వైద్య సదుపాయాలు, అత్యాధునిక చికిత్సా పద్ధతులు, ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు నిర్వాహకులు తెలిపారు. తుర్కయంజాల్ పరిసర ప్రాంతాలకు ఈ కొత్త క్లినిక్ మెరుగైన సేవలు అందిస్తూ ఒక మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ ఉప సర్పంచ్ తుల్లా నర్సింలు గౌడ్, నరేందర్ గౌడ్, మేతరి శంకర్ క్లినిక్ డాక్టర్లు, మేనేజ్‌మెంట్ శ్వేతా బాలు తదితరులు పాల్గొన్నారు.



### గ్లోబిట్ సమ్మిట్2025 విద్యుత్ పనులను పర్యవేక్షించిన

## చిలుకమర్రి చక్రపాణి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఫోర్త్ సిటీలో వచ్చే నెల డిసెంబర్ 8,9 తేదీల్లో జరగనున్న గ్లోబిట్ సమ్మిట్%-%2025 సదస్సుకు సంబంధించిన విద్యుత్ ఏర్పాట్లను టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి పరిశీలించారు.మహేశ్వరం 400 కెవీ సబ్ స్టేషన్, మీరఖాన్ పేట్ 33 కెవీ సబ్ స్టేషన్, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు సహా జరుగుతున్న పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేసినట్లు కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్,ఏడిఈ.శంకర్,ఏ.ఈ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు గ్రీన్ మధిర లక్ష్యంగా పనిచేద్దాం



మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.లత అధ్యక్షతన జరిగిన సుస్థిర అభివృద్ధి కొరకు మొక్కల పెంపకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా మధిర తహసీల్దార్ ఆర్ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ లాంటి నగరాలలో కాలుష్యం వలన ప్రజలు ఆక్సిజన్ తో ఇబ్బంది పడి ఆక్సిజన్ హబ్ వెళ్ళాలిసివస్తున్నది అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి గ్రీన్ మధిర చేద్దామని తెలిపారు మరొక అతిధి శ్రీ రమేష్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మధిర టౌన్ మాట్లాడుతూ గ్లోబల్ వామింగ్ లో ఉన్న ఇబ్బందులు తొలిగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, ప్లాస్టిక్ ను నిరోదించాలని కోరారు.మరొక అతిధి శ్రీ మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ చెట్లను నాటడం వలన పర్యావరమే కాకుండా వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయని పండ్లు,నీటిని అరికట్టడం,వైద్యానికి ఉపయోగం ఉన్నదని తెలిపారు.షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ మధిరను చేయుటకు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంటర్నెట్ ఎక్స్చేంజి,న్యూఢిల్లీ వారి సౌజన్యంతో మొక్కలు నాటడం వాటిని సంరక్షణ మరియు అవగాహనా హైస్కూల్ స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేయుట కొరకు మధిర పట్టణ సామాజిక సేవకులు పత్రిక ప్రతినిధులు అధికారులు,పట్టణ ప్రజలు పాల్గొని అభివృద్ధి చెందుతున్న మన మధిరను గ్రీన్ మధిరగా మార్చుదామని కోరారు. విజయకుమార్(ఫారెస్ట్ డిపార్ట్మెంట్ )మాట్లాడుతూ వర్షం సకాలంలో పడాలంటేమొక్కలు ఆధారం అని వర్షపు నీటిని భూమి కోత కాకుండా మొక్కలు కాపాడతాయని తెలిపారు తదనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా ఆర్ సి ఎహె సాంబయ్య అధ్యాపకులు టీ నాగరాజు ఎం లాలయ్య పి కమల ఎస్ కె జరీనా బేగం టీ ప్రగతి కె కొండలరావు కళాశాల విద్యార్థులు షేర్ సిబ్బంది హనుమంతరావు రామిరెడ్డి గోపాలస్వామి శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు.

## సామాజిక భద్రత మనందరి ప్రధమ కర్తవ్యం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)ఢిల్లీ మరియు శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్పందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శ్రీరాములు మాట్లాడుతూ దేశ భద్రత మన అందరి సామాజిక బాధ్యత అని.... దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని, ఉన్నతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రజల ప్రాణాలను హరించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ మన పరిసరాల్లో, కాలనీలలో, గ్రామాల్లో అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. మన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అనాధికారికంగా విదేశీ వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు అనే అనుమానాలు ఉన్నాయని....ఈ నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు, మరియు ప్రజలంతా కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సుల్లోభద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలిఅనుమానాస్పద విషయాలను సంబంధిత అధికారులకు ఎలా తెలియజేయాలి కాలనీలు, పంచాయతీలు స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడంవంటి అంశాలపై చర్చించి, సమిష్టిగా చర్యలు తీసుకుంటే మన సమాజం మరింత సురక్షితంగా ఉంటుందన్నారు.మన దేశ భద్రత %-% మన బాధ్యత.మన మహేశ్వరం నియోజకవర్గాన్ని %-% మన చేతులలో భద్రంగా ఉంచుకుందాం.

### ప్రతి పౌరుడుకి డిజిటల్ భద్రతకు సంబంధించిన

## మౌలిక జ్ఞానం తప్పనిసరి




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర కోర్టు పరిధిలో నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం విశేష స్పందన పొందింది. కార్యక్రమానికి మధిర కోర్టు న్యాయమూర్తి శ్రీమతి దీప్తి వేముల ముఖ్య అతిథిగా హాజరయ్యారు . న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాల ప్రమాదాలను గుర్తు చేస్తూ,ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, డేటా చోరీ,ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు డిజిటల్ భద్రతకు సంబంధించిన మౌలిక జ్ఞానాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు.అలాగే, అనుమానాస్పద లింకులు, తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్,ఓటీపీఆధారిత మోసాలు,యూపీఐ/బ్యాంకింగ్ ఫ్రాడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితులలోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ నేరం ఎదురైన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబరక్రైమ్.గౌట్.ఇన్)లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఆలస్యం చేస్తే నష్టాన్ని తిరిగి పొందటం కష్టమవుతుందని వివరిస్తూ ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ జన్నుభద్రయ్య,న్యాయవాదులు బోజెడ్ల పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వర రావు,డి.జగన్ మోహన్ రావు,కె.రమేష్, విజయ్,జే రమేష్,సతీష్, రమేష్ మరియు వి.మధురి తేజ పాల్గొనడం జరిగింది.

## ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయక్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో పాల్గొన్న ఏనుగు జంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్ గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్ బూత్ అధ్యక్షుడు హరి సింగ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగేందర్ రవి వర్తుల రఘుపతి మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్లా లాజర్ శివగంగా చైర్మన్ అల్లే కుమార మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి మండల్ యూత్ అధ్యక్షుడు రాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్ అంగోత్ వినోద్ నాయక్ నేనావత్ గోవింద్ నాయక్ సురేందర్ హనుమంతు ప్రభువు రామవత్ మోహన్ రామవాత్ గోపాల్ భాగ్య చేన్య మధు దేవేందర్ జగన్ రామావత్ రవి ఆంగోత్ హరిసింగ్ అంగోత్ గోపాల్ మేఘ వత్తు హరి గణేష్ తేజ అంజి గోపి శీను బన్సీ భాస్కర్ రమేష్ రామ్లా శివ ఆర్ శీను కె రాములు కే మైసయ్య పి చందు ఏ రాకేష్ జి రాకేష్ ఏ అరుణ్ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!



మేడిపల్లి/మన సాక్షి గొంతుకతెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన స్టూడెంట్స్ విత్ మేయర్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంటధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంఠదామంను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల ఫీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్టాలకు/విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
ఆదివారం16నవంబర్2025



# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం

### కు వెళ్లిన జనగామ జిల్లా జర్నలిస్ట్ లు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**శనివారం హైదరాబాద్ ఎల్బీ నగర్ లో గల కమ్యూనిటీ సెంటర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి టిడబ్ల్యూజెఎఫ్ జనగామ జిల్లా కమిటీ సభ్యులు వెళ్లారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతక్రింది కృష్ణమూర్తి, కోశాధికారి కుచన సుప్రీం,జిల్లా నాయకులు దామెర రాజు,ఈగం సోమేశ్ పాల్గొన్నారు.

# మూగ జీవాలు కూడా త్రాగలేని ఉప్పు నీరు తాగుతున్న కేసిరెడ్డిపల్లి ప్రజలు



**మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్**ఎర్రుపాలెం శివారు కేసిరెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటి పరిశీలనలో తాగునీటి సమస్యలు భయంకర స్థాయిలో ఉన్నట్లు బయటపడింది. ఇనగాలి%-రాజుదేవర్లపాడుకట్లేరు మధ్య మిషన్ భగీరథ పైప్‌లైన్ జాయింట్ ఏడాదికి పైగా పాడై ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం వల్ల ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, కచవరం, కొత్తపాలెం, కొత్తగోపారం, రామపురం, రెమిడిచర్ల సహా పలు గ్రామాలు తీవ్రమైన తాగునీటి దుర్భిక్షంతో అల్లాడుతున్నాయి.గ్రామస్థులు వేదన వ్యక్తం చేస్తూతాగునీరు కోసం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి క్యాన్లలో నీరు మోసుకుని రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని తాగునీరు వ్యాపారం చేసే కొందరు ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కేసిరెడ్డిపల్లి గ్రామం అత్యంత దయనీయ స్థితిలో ఉంది.గ్రామంలో మూగ జీవాలు కూడా తాగడానికి ఇష్టపడని ఉప్పునీరు క్లోరైడ్ నీరు ప్రజలకు అందుతుంది. ఈ కలుషిత నీరు తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు చర్మవ్యాధులు కీళ్ల నొప్పులు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు రోజురోజుకు భయంతో ఆందోళనతో జీవిస్తున్నారు.అధికారులు మాత్రం సంవత్సరకాలంగా ఈ సమస్యను పట్టించుకోకుండా చేతులు జోలికే పెట్టలేని పరిస్థితి.వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీటి సమస్య నుండి ప్రజలను తప్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.మరమ్మతులు పూర్తయ్యే వరకు గ్రామాలకి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేశారు.సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించే హక్కు తమకు ఉందని గ్రామవాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాధలను వెల్లడించారు.

# ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండాకి ఘన నివాళి



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా నవంబర్ 15 1875 తేదీన జన్మించారు అరాచకమైన పాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటువంటి తరుణంలో బ్రిటిష్ వారిని అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘైత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళపై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిమాణాలకు వ్యతిరేకంగా నాడు బిర్సా ముండా ఆదివాసుల గౌరవం కోసం ఆదివాసుల హక్కు కోసం బ్రిటిష్ వారిని వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు భారతదేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొదటిగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిట్స్ ఆ ముండా యొక్క స్ఫూర్తి అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటారని తెలియజేస్తూ అతని ఆశయాల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ పకృతిని సంరక్షించేందుకు బాధ్యత మనదని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది



# ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

### -ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:**నాణ్యమైన వైద్య సేవలు అందించి వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్న గూడ పరిధిలో నూతనంగా నెలకొల్పిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుక మధుసూదన్ రెడ్డి, కొత్త కురుమ మంగమ్మ, కుప్మ ఐలయ్య, కాకుమాను సునీల్, ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,హాస్పటల్ యాజమాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.




# గుంతల మాయమైన రోడ్డు

### స్పందించి మట్టిని పోయించిన గ్రామ యువకులు

**నవంబర్15మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)**మండల పరిధిలోని రాయిపల్లి స్టేజి వద్ద మోత్కూర్ రాయగిరి ప్రధాన రహదారి పై ఇటీవల పోసిన రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారడంతో,ఆవేదనకు గురై ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని గమనించిన గ్రామ యువకులు, జట్ట శ్రీశైలం, బెజ్జరబోయిన సాయి,కొల్లు మధుసూదన్ రెడ్డి,స్పందించి వెంటనే జెసిబి ని పిలిపించి మట్టిని పోయించి ప్రయాణం సుగమం చేశారు,వీరు చేసిన పనికి పలువురు స్థానికులు ప్రయాణికులు అభినందించారు,

# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విజయోత్సవం ...



**మన సాక్షి గొంతుక గోదావరిఖనిహైదరాబాద్ :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇరవై నాలుగు వేయిల ఏడు వందల ఇరవై తొమ్మిది ఓట్ల ఆదిక్యం తో గెలుపు...రామగుండం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇరవై నాలుగు వేయిల ఏడు వందల ఇరవై తొమ్మిది ఓట్ల మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, సూచన మేరకు 21వ డివిజన్ వీర్లపల్లి లక్ష్మీపురం ఎల్కలపల్లి గేట్ కాంగ్రెస్ పార్టీ 21డివిజన్ ఇంచార్జ్ కొక్కిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాణా సంచ పేల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ మాజీ కార్పొరేటర్ చిట్టాబోయిన రాజ్ కుమార్ మాజీ సర్పంచ్ ఆర్. ఏం. సి. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నూరి శంకర్, దబ్బుట మల్లేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతీనిది బండ రమేష్ రెడ్డి కుందరపు నాగరాజు కొత్తపెల్లి రాజు ఉపేందర్ పొన్నం శ్యామ్ సుందర్, ఖాతం వెంకటేష్ చిలుముల వెంకటేష్ సమ్మట సురేష్ తుంగ పిండి ప్రకాష్,కంది దివాకర్ సైదీ మామ్, కట్ల గణేష్ విష్ణు తుంగపిండి విష్ణు ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదంలో భార్య మృతి, భర్తకు, కొడుకు కు గాయాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు**మెదక్ జిల్లా జాతీయ రహదారి 44 హైవే




పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన భార్య మృతిచెందగా, భర్త, కుమారుడు ఇద్దరికి గాయాలైన సంఘటన ఇస్లాంపూర్ గ్రామంలో విషాదాయ ఛాయలు అలుముకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి తన కుమారుని స్కూల్ ఫీజు కట్టి ఇంటికి వస్తుండగా దంపతులు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందిన దుర్ఘటన శనివారం చోటుచేసుకుంది.తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన పాటి చందూ, తన భార్య పాటి లక్ష్మీ, కుమారుడు తనయ్ (6) తో కలిసి మాసాయిపేట మండలం రామంతాపూర్ లోని జాన్ స్కూల్‌కు వెళ్లి ఫీజు కట్టి తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఇదే సమయంలో వెనుకనుంచి వచ్చిన కంటైనర్ లారీ బైక్‌ను ఢీకొనడంతో పాటి లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. పాటి చందూకు తలకు తీవ్రమైన గాయాలు, చిన్నారి తనయ్‌కు కూడా గాయాల య్యాయి వెంటనే 108 అంబులెన్స్ పైలెట్ భాను సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇస్లాంపూర్ మాజీ సర్పంచ్ జంగం రమేష్ మాట్లాడుతూ ఈ ప్రమాదం గ్రామంలో తీవ్ర విషాదాన్ని కలిగించిందని, గాయపడిన వారి చికిత్స కోసం అవసరమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు.



# "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**జగిత్యాల జిల్లా నవంబర్ 15 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**ఈనెల నవంబర్ 17,న జరగబోయే "చలో ఢిల్లీ" కార్యక్రమానికి కి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నియోజకవర్గ, మండల ఇన్చార్జులు మరియు అనుబంధాల సంఘాల నాయకులు "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సిద్ధం కావాలని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, దుమాల గంగారం, కోరారు. "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు జస్టిస్ సి.జె.ఐ. గవాయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని శ్రీనివాస్, గంగారం డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగాన్ని ధిక్కరించి చట్టాలను లెక్కచేయకుండా మన పట్ల ఎవరు మనల్ని అవ మానించిన మన మీద దాడి చేసిన వారిని చట్టం ముందు దోషిగా దోషులుగా నిలబెట్టే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని వీరు స్పష్టం చేశారు.. ఈ నెల 17,న"చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు, ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు, "చలో ఢిల్లీ "కి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, దూమల గంగారం, సురుగు శ్రీనివాస్,పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, నక్క సతీష్ సంఘపు ముత్తు పొడిటి సునీల్, బెజ్జంకి రమేష్, దూమల గంగారాం, బొల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# 108.102.అంబులెన్స్ అకస్మాత్తుగా తనిఖీ



జగిత్యాల జిల్లా నవంబర్ 15 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య గొల్లపెల్లి మండల కేంద్రం లో 108.102 అంబులెన్స్ను ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలు ఔషధ విలువలు రికార్డులు వాటి పనితీరు సమీక్షించారు రోగులకు తక్షణ ప్రథమ చికిత్స అందించడంలో ఎటువంటి లోపా లు ఉండకూడదని సిబ్బందికి సూచించారు ఈ నెలలో ఎక్కువగా అస్తమా చాతి నొప్పి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నందున అంబులెన్స్ లో ఆక్సిజన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు క్షేత్ర గాత్రులకు వేగవంతమైన వైద్య సేవలు అందించడం పై దృష్టి పెట్టాలని సూచించారు గొల్లపెల్లి మండల 102.108 సిబ్బంది చూపుతున్న కృషి పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యి యం టీ. గిరిబాబు జుంజు పెల్లి అరుణ్ పైలెట్ అశోక్ పాల్గొన్నారు

### సిపిఐ శతవార్షికోత్సవాల బహిరంగ సభను

# జయప్రదం చేయండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 15 హైదరాబాద్ డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే సీపీఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు...సూర్యాపేట జిల్లా మోతే లో పాత్రికేయులతో మాట్లాడుతూ... భారత పార్లమెంటు చరిత్రలో 100 సంవత్సరాలు సుదీర్ఘ ప్రయాణం చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని, భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక పార్టీ సిపిఐ అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వ వహించి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని విలీనం చేసిన మహోన్నత చరిత్ర సిపిఐ పార్టీ ది ఆయన అన్నారు.



# జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు

### తెలియజేసిన పసుపులేటి పవన్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 15 హైదరాబాద్ నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మోరల్ వాచ్ డాగ్ గా పనిచేయడం ప్రారంభించింది. పత్రికలు జర్నలిజం ప్రమాణాలను పాటించేలా శక్తిమంతుల ప్రభావానికి లోకాకుండా చూసేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేశారు మొదటి ప్రెస్ కమిషన్ సూచనల మేరకు 1956 లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. జర్నలిజంలో వృత్తిపరమైన ప్రమాణాలను కొనసాగించడానికి ప్రెస్ కౌన్సిల్ దోహదపడుతుంది

ఫోర్త్ ఎస్టేట్ అని పిలువబడే పత్రికలు ప్రజాభిప్రాయాన్ని చెప్పడంలో సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో అధికారంలో ఉన్నవారిని జవాబుదారీగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి భావ ప్రకటన స్వేచ్ఛ భావ వ్యక్తీకరణ సూత్రాలను నిలబెట్టడానికి ఈ జాతీయ పత్రికా దినోత్సవం స్ఫూర్తిగా నిలుస్తుంది

భారత మీడియా ల్యాండ్ స్కేప్ కొన్నేళ్లుగా సవాళ్లను ఎదుర్కొంటోంది మారుతున్న కాలానికి అనుగుణంగా తన స్థితిస్థాపకతను ప్రదర్శిస్తూ గణనీయంగా అభివృద్ధి చెందింది. ప్రింట్ జర్నలిజం యుగం నుంచి డిజిటల్ యుగం వరకు పత్రికలు నిరంతరం కొత్త సాంకేతికతలను అనుగుణంగా మార్చుకొని సమాచారం దేశంలోని ప్రతి మూలకు చేరేలా చేస్తున్నాయిఏదేమైనా జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకోవడం వల్ల విధి నిర్వహణలో పాత్రికేయులు ఎదుర్కొనే సవాళ్లు తెలుస్తాయి. అని మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ పేర్కొన్నారు.



### ఆదరణ సేవ ఫౌండేషన్ లో

# అన్నదానం

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ఎమ్మార్పీఎస్ మధిర మండలం ఇంచార్జ్ పార్శపు ఎనుక మాదిగ మనవడు రోషన్ శ్యామ్ పుట్టినరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ అనాధాశ్రమం నందు వృద్ధులు మతిస్థిమితం లేని వాళ్ళకి అన్నదాన కార్యక్రమం మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాయవరపు దాసు మాదిగ యేసుపోగు ఇర్మియ మాదిగ కూరపాటి సురేష్ మాదిగ కుటుంబ సభ్యులు పార్శపు రాకేష్ సింధు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు

1) నక్కులూరి స్వప్న-195002) వి వెంకటేశ్వర్లు-17500మధిర శ్రీమతి రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు చెక్కులు ఇచ్చి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన తెలిపినారు.ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరికి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు తుమ్మల నాగేశ్వరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి, మండల నాయకులు ఆవల గురుబ్రహ్మం,జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.



### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించినందుకు

మన సాక్షి గొంతుక గోదావరిఖని రామగుండం నియోజకవర్గంలో విజయోత్సవంగా టపాసులు పేల్చి స్వీట్లు పంచుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో 23వ డివిజన్ ఇన్చార్జి బెంద్రం సునీత రాజిరెడ్డి మరియు డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్,మల్లేష్, ఎల్లయ్య,విజయ్, కుమార్,ఆటో యూనియన్ సభ్యులు స్థానిక దుకాణాల సముదాయాల సభ్యులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డి సాధ్యం అలాగే రామగుండం అభివృద్ధి రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ సాధ్యమైన విషయం తెలియడం జరిగింది





### బిహార్ ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక

# అఖండ విజయం

#### బిజెపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్ నల్లగట్టు శ్రీనివాస్

తిరుమలాయపాలెం నవంబర్ 15 //మన సాక్షి గొంతుక న్యూస్//బీహార్ లో రౌడీయిజాన్ని గుండాయిజాన్ని తిరస్కరించి ఎన్డీయే ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధికి పట్టం గట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా జరుగుతున్న పురోగతి ఇకపైనా కొనసాగించాలని నిశ్చయించుకున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి ప్రసాద్ నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయేకు బంపర్ మెజారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు కానీ, కాంగ్రెస్ మాత్రం ప్రతి ఓటమికి ఎన్నికల కమిషన్‌ను దోషిగా చూపించే చౌకబారు రాజకీయాల్లోనే మిగిలిపోయింది. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్‌తో చీకటి ఒప్పందాలు, కోట్ల రూపాయలు డబ్బులు పంపిణీ చేసినందుకే కాంగ్రెస్ గెలిచింది. ఎలక్షన్ కమిషన్‌పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు సమాధానం చెప్పాలి ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతుంది. తెలంగాణలో బీజేపీ ప్రభంజనం వస్తోంది. మేము వెనక్కి తగ్గం, రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సహకారంతో వారి సూచనలతో పని చేస్తామని ఖమ్మంలో బీజేపీ శక్తిని ఎవరూ ఆపలేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపుతామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ శ్రేణుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం అని జిల్లా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు



### దేవాలయ విగ్రహాల బొడ్రాళ్ల ప్రతిష్టాపన

# మహోత్సవాలు ప్రారంభం

మన సాక్షి గోంతుక న్యూస్// గండీడ్ ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ గ్రామంలో ధ్వజస్తంభ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలు శుభారంభం అయ్యాయి. నవగ్రహ గణపతి, శివలింగం, జంట నాగులు, కుమారస్వామి%-%పార్వతీ, దత్తాత్రేయ స్వామి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠకు సంబంధించి ఈరోజు గ్రామంలో సంప్రదాయ వాద్యాలతో, భక్తి శోభతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామ వీధులు తీగల దీపాలతో, రంగోలీలతో పండుగవాతావరణం సంతరించుకున్నాయి.మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాల్లో భాగంగా నవంబర్ 15న గణపతి పూజ, పుణ్యాహవాచనం అనంతరం విగ్రహాలను ఆలయంలోకి శుభప్రవేశం చేయనున్నారు. నవంబర్ 16న ఉదయం జలాధివాస, మంటప పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేస్తారు. నవంబర్ 17న అన్ని విగ్రహాల ప్రతిష్టాపన, అష్టదిగ్బంధన అర్చనలు, పుష్పాలంకరణ, మంగళహారతి నిర్వహించిన తరువాత తీర్థప్రసాదం, అన్నప్రసాదం వితరణతో మహోత్సవాలు ముగియనున్నాయి.

గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు కార్యక్రమాలకు అందరూ హాజరై స్వామి కటాక్షం పొందాలని ఆహ్వానం తెలిపారు.

# టి ఆర్ టిఎఫ్ చేగుంట మండల కమిటీ ఏకగ్రీవం




చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 11 టి ఆర్ టి ఎఫ్ చేగుంట మండల అధ్యక్షులుగా జగన్ లాల్ కరీంనగర్ మరియు మండల ప్రధాన కార్యదర్శిగా రు దేవరాజ్, పులిమామిడి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ అభినందనలు తెలియజేశారు. ప్రణీద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడుస్తుంది. ఉపాధ్యాయ మిత్రులంతా ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన మండల కమిటీ సంఘ్ కార్యక్రమాలను ఉపాధ్యాయులకు చేరవేస్తూ, వారికి చేరువ కావాలని సూచించారు.నూతన కమిటీ మాట్లాడుతూ మాపై నమ్మకముంచి భాద్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై తమ వంతు భాద్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారుజిల్లా కౌన్సిలర్ లుగా వెంకన్న బోనాలమరియు అబ్దుల్ రషీద్ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలతో కాంగ్రెస్ పార్టీ
# జెండా ఎగరేస్తాం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఇందిరమ్మ పాలనకు పట్టం కట్టి జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,నాయకులు అందరూ ప్రచారం చేసిన ప్రజలు ఇందిరమ్మ పాలన, రేవంతన్న మాట పై కట్టుబడి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి,ఎంపిటిసి, జెడ్పిటిసికాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి పేద ప్రజల ప్రజా పాలన ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో పథకాలు ప్రజలకు అందుతాయని ,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.



### నూతన వధూవరులను
## ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం సిద్దుల గుట్ట డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లాలసత్యనారాయణ కూతురు వివాహానికి బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ బండకింది హరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిడి విద్యనాథ్ ,గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, కిసాన్ కాంగ్రెస్ చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, పెనువెల్లి వెంకన్న, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ,నీలా రమేష్ , పస్తం పోచయ్య, గంగరబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు
## జయప్రదం చేయండి




తిరుమలయపాలెం 15 నవంబర్ //మన సాక్షి గొంతుక న్యూస్// ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు జయప్రదం కొరకు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు అనూష గార్డెన్ లో కేశవపురం రోడ్డు నందు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జరుపుతున్నామని ఈ తరగతులను జయప్రదం చేయాలని మహిళా లోకానికి జిల్లా నాయకురాలు బింగి సుధా పిలుపునిచారు ఈ క్లాసులో భారత దేశంలో జాతీయోద్యమంలో మహిళా పాత్ర అనే క్లాసును సంఘం రాష్ట్ర కార్యదర్శి అందే మంగా గారు బోధిస్తారు ఉద్యమ నిర్మాణ క్లాసును రాష్ట్ర అధ్యక్షురాలు జి అనుసూర్య మరియు ముగింపు ఉపన్యాసం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మధు అన్న తదితరులు పాల్గొని ఉపన్యాసిస్తారు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరకాల లక్ష్మక్క వై. జానకి పాల్గొంటారు కావున క్లాసులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఎమ్మార్పీఎస్ కు అండగా ఉంటా :
## పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.



తిరుమలాయపాలెం, నవంబర్ 15 //మన సాక్షి గొంతుక న్యూస్//ఎమ్మార్పీఎస్ శ్రేణులకు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు.తిరుమలాయపాలెం మండలంలో శనివారం ఆయన పర్యటించారు.పర్యటనలో భాగంగా మాదిరిపురం గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం పలు మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పిండిప్రోలు మీదుగా వేదుళ్ళచెరువు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళను తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ శ్రేణులు స్వయంగా కలిశారు.సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా ఈ నెల 17 న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వెళ్లేందుకు ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్,బీరోలు గ్రామానికి చెందిన చింతిరాల నాగభూషణం,లపంగి రాములు కోరగా సానుకూలంగా స్పందించిన కందాళ ఉపేందర్ రెడ్డినలభై వేల రూపాయలను తక్షణమే ఆర్థిక సాయంగా అందించారు.గతంలో కూడా ఢిల్లీ వెళ్లేందుకు సహకారం అందించానని,భవిష్యత్ లో కూడా తోడ్పాటునిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న,నాయకులు మంచా నాయక్,ఆర్మీ రవి,కీసర సంకీర్తన్ రెడ్డి,ఇస్లావత్ రవి,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి






తిరుమలాయపాలెం నవంబర్ 15//మన సాక్షి గొంతుక న్యూస్//విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తద్వారా సమాజాభివృద్ధి చెందుతుందని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ విశిష్ట అతిథి సరబూ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు తేదీ రెండు నెలల మాత్రమే ఉందని శ్రద్ధగా చదివి కళాశాలకు ఉత్తీర్ణశాతం పెంచేందుకు విద్యార్థులు శక్తివంచలు లేకుండా చదివి కళాశాలకు పేరు తేవాలని ఆయన పేర్కొన్నారు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే నిర్వహించబడినది. కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వక్తలు సూచించారు, విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో స్వాగతం పలికారు. ఖమ్మం యువజనోత్సవాలల్లో పాల్గొన్న వారికి కళాశాల తరఫునుండి ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో విద్యార్థులు విద్యార్థినీ విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు నిర్వహించబడినవి. విద్యార్థినీ విద్యార్థుల ఆటపాటలతో ఉత్సవ భరితంగా కార్యక్రమం సజావుగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చావా వెంకటేశ్వరరావు, వీరస్వామి, చంద్రమౌళి, ఎన్ ఎన్ ఎస్ పి ఓ నారాయణరావు కెమిస్ట్రీ అధ్యాపకురాలు లలిత, లైబ్రరీయన్ పద్మావతి, అధ్యాపక ఆధ్యాపకేతర బృందం చామకూరి ఉపేందర్ గోకినపల్లి వీరభద్రం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శివపార్వతుల
# కల్యాణోత్సవం





తిరుమలాయపాలెం నవంబర్ 15 //మన సాక్షి గొంతుక న్యూస్// పవిత్ర కార్తిక మాసం సందర్భంగా మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు శ్రీ వీర కాశీ పట్టణంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ పూజారి మడి కంటి వీరభద్ర స్వామి వేద పండితులు పూజారి లక్ష్మణ్ శర్మ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తల చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి... సుగుణమ్మ (గురుమాత ) మడి కంటి శంకర్ (గురుస్వామి ) మడి కంటి నాగమణి ధర్మపత్నిలు మాట్లాడుతూ వీర కాశీపట్నం 13వ వార్షికోత్సవాలు స్వస్తిశ్రీ వ్యవహారిక చంద్రమనేనా విశ్వాసు నామ పవిత్ర కార్తీక మాస బహుళ ఏకాదశి సందర్భంగా వీర కాశీ పట్టణం శివాలయం లో అభిషేకాలు ఆకాశదీపం దీపోత్సవం శివపార్వతుల కళ్యాణం సందర్భంగా రేసు సత్తిరెడ్డి.సునీత దంపతులు బర్మావత్ నాగేంద్రబాబు. రేణుక దంపతులు బాడిస వీరన్న.సరస్వతి దంపతులు వర్మావత్ రంగా. బుజ్జి దంపతులు పీటల మీద కూర్చోవడంతో శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించామని ఆలయానికి వచ్చిన భక్త జనానికి మహా అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్త అశేష జనం పిండిప్రోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు